కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర కోసం ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ చూపిన పోరాటపటిమ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతారని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని చేనేత సంఘాల నాయకులతో కలిసి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలందించారని అన్నారు. అదే విధంగా సహకార సంఘాలకు ఆద్యుడని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, సీత వెంకటేశం, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, గునిగంటి మల్లేశ్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, భోగ నర్సింహ, భారత బాల్‌రత్నం, కర్నాటి అంజమ్మ, టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, కర్నాటి బాలరాజు, ముస్కూరి నర్సింహ, సంగెం చంద్రయ్య, మెరుగు శశికళ, కెఎల్‌బీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ రాపోలు జ్ఞానేశ్వర్, కోశాధికారి భారత వాసుదేవ్, తడక యాదగిరి, పాండు, భూషణం పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చేనేత నాయకులు


ఆలేరురూరల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

వలిగొండ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిని యాదగిరి, పిట్టల ఆంజనేయులు, గంజి వెంకటేష్, ఎక్కల దేవిశ్రీనివాస్, రచ్చ సంతోష్, జగన్‌మోహన్, పాపని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బేతి రాములు, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, జల్లి నర్సింహులు, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, సిద్దులు, ఫయాజ్, శ్రీను పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు నోముల యాదగిరి, మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, నాయకులు పెంట శంకరయ్య, వంగ శ్రీనువాస్, ఎలగందుల శ్రీనువాస్, రచ్చ భిక్షపతి, బుచ్చిరాములు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం అజరామం

రామన్నపేట : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన కోసం తొలి మలిదశ ఉద్యమ సమయంలో ఆచార్య కొండా లక్ష్మన్‌బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు అజరామమని పద్మశాలీ సంఘం మండల గౌరవాధ్యక్షుడు సంగిశెట్టి సుదర్శన్, అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మండలంలోని రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు మిర్యాల భాస్కర్, పున్న నరసింహ, అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, పున్న వెంకటేష్, నాయకులు రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, కోడి పాండునాథ్, సూరపల్లి యాదగిరి, రాపోలు బలరాం, వనం సత్తయ్య, పురుషోత్తం, కొంగరి జానయ్య, పాల్గొన్నారు.

లక్ష్మణ్‌బాపూజీ సేవలు చిరస్మరణీయం

చౌటుప్పల్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలో శనివారం లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి వేడుకలను లక్ష్మణ్‌బాపూజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, కౌన్సిలర్లు శ్రీధర్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో దూడల భిక్షంగౌడ్, రమనగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, ఊడుగు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

మోత్కూరు : పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం చేనేత సహకార సంఘం, పద్మశాలి సంఘం, మండల, పట్టణ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నర్సయ్య, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సురపల్లి శివాజీ, వంగరి రఘు, వెంకటేశం, అంజయ్య, రామకృష్ణ, జవహర్, జనార్దన్, తదితరులున్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శనివారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు భోగ వెంకటయ్య, పద్మశాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు


రాజాపేట : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చౌటుప్పల్‌లో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు


రామన్నపేట : బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

రాజ్యాధికారంతోనే అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్

భూదాన్‌పోచంపల్లి : రాజ్యాధికారంతోనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని కొండా లక్ష్మణ్‌బాపూజీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ రాపోలు జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో వివిధ చేనేత సంఘాల నాయకులు, బీసీ సంఘాలు, మాజీ సర్పంచులు, అఖిలపక్ష రాజకీయ నాయకులతో 'బీసీ సమగ్ర కులగణన, సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, తడక యాదగిరి, భారత వాసుదేవ్, భారత లవకుమార్, సీత వెంకటేశం, పట్నం కృష్ణకుమార్, గునిగంటి రమేశ్, గోడల ప్రభాకర్, గుండ్ల రాజు, పల్లెకాడి బస్వయ్య, అంకం పాండు, దామోదర్, శశికళ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


సన్మానం పొందిన ఉపాధ్యాయులు

మోత్కూరు : ఉపాధ్యాయులు తాము పనిచేసే పాఠశాలకు మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలని మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన నర్సయ్య, అశోక్, మురళీలతో పాటు పదోన్నతి పొందిన జబీన్‌ను, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, రిటైర్డ్ ఎంఈఓ యాదిరెడ్డి, అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠశాలలో రెడ్ కలర్ డే


రెడ్ కలర్ దుస్తులతో విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని మాంటిస్సోరీ పాఠశాలలో శనివారం రెడ్ కలర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులు ధరించి ప్రదర్శన చేపట్టారు. అనంతరం రెడ్ కలర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునంద, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్టీఐ విభాగాల కన్వీనర్‌గా స్వామిగౌడ్


స్వామిగౌడ్

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అడ్వకేట్ అంతటి స్వామిగౌడ్ తెలంగాణ పీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ విభాగాల కన్వీనర్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అశోక్‌గౌడ్ శనివారం స్వామిగౌడ్‌కు నియామక పత్రాలు అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక


సమావేశంలో మాట్లాడుతున్న మణికంఠ

భువనగిరి : పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో శనివారం ఏబీవీపీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా గద్దె నితిన్, సంయుక్త కార్యదర్శిగా మణికంఠ, వివేకానంద జోనల్ ఇన్‌చార్జ్‌గా పవన్‌కుమార్, అంబేద్కర్ జోనల్ ఇన్‌చార్జ్‌గా గణేష్, ఉపాధ్యక్షులుగా సామల సాయికుమార్, నగర కార్యవర్గ సభ్యులుగా నీలకంఠ, ఉదయ్, హర్షవర్ధన్, మణిసాయి, లోకేష్, అంకిత్, శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యురాలు జూపల్లి దీపిక పాల్గొన్నారు.

ఆయుష్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి


కార్మికులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యురాలు

చౌటుప్పల్ : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. పట్టణంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా భవనంలో ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం వృద్ధాప్యంలో ఉన్నవారికి కోసం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, నాయకుల వెంకటయ్య, ఎజాస్‌పాష, ఖలీల్, శ్రీశైలం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు


ఏఓ మాధవిని సన్మానిస్తున్న వ్యవసాయ అధికారులు, నాయకులు

రాజాపేట : వృత్తిలో అంకితభావంతో పనిచేస్తే వారికి సమాజంలో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ దామోదర్, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. 12సంవత్సరాల పాటు మండల వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి బదిలీపై వెళ్లిన మాధవిని శనివారం స్థానిక రైతువేదికలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పీఏసీఎస్, ఫర్టిలైజర్ నిర్వాహకులు, ఏఈ ఎం.అపర్ణ, ఏఈఓలు అంజయ్య, ప్రణీత, భవ్యత, వినిత, నాయకులు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, మేక వెంకటేశ్వర్‌రెడ్డి, సట్టు తిరుమలేష్, దాచపలి శ్రీను, స్వరణ్‌పాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

భూమిని కాపాడాలని వినతి

భువనగిరి రూరల్ : ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని నందనం గ్రామ పరిధిలోని సర్వే నం 258లో గల 15ఎకరాల 38గుంటల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని నాగిరెడ్డిపల్లి, ఏంబావి గ్రామస్తులు తెలిపారు. అదే సర్వే నంబర్‌లో 8ఎకరాల పట్టా భూమి ఉందని, ఇదే అదునుగా పట్టాదారులు ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


గుండాల : తుర్కలశాపురంలో మాట్లాడుతున్న సీడీపీఓ జ్యోత్స్న


భువనగిరి రూరల్ : అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సీడీపీఓ రమ

అడ్డగూడూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధురమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని చౌల్లరామారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవం

గుండాల : మండలంలోని తుర్కలశాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోత్స్న మాట్లాడుతూ.. గర్భిణులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షమీమ్‌బేగం, యాకుపాషాబేగం, ఏఎన్‌ఎం దేవేంద్ర, సీహెచ్‌ఓ వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా శనివారం సీమంతాలు, అన్నప్రాసన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రమ పాల్గొని పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఊర్మిల, సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు దంతూరి భాగ్యమ్మ, యమున, లక్ష్మి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా, అమల, అనూష, ఆశాలు సరిత, లావణ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కప్రాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి మాట్లాడారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సంటర్‌లో వైద్యాధికారి వాణి గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సాంబులమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం, ఆరెగూడెంకు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మలిపెద్ది రజిత, వనం స్వామి, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రామచంద్రు, నాగార్జున్‌రెడ్డి ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత..

మండలంలోని పాటిమట్లకు చెందిన గోల్యాల అనసూర్య అనారోగ్యంతో చికిత్స పొందుతుండడంతో మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం హైదరాబాద్‌లో ఆమె కుమారుడు రాంరెడ్డికి అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిని చీదరకంటి స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అతడి కుటుంబానికి రూ.30వేలు అందజేశారు.

మహిళల హక్కులపై అవగాహన

బీబీనగర్ : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జిల్లా మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళలు – తమ హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సాధికారిత సభ్యులు హర్ష, భార్గవి, నిఖిత, మనీషా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బస్సును యథావిధిగా నడపాలి

రామన్నపేట : రామన్నపేట– చౌటుప్పల్ పట్టణాల మధ్య మండలంలోని సిరిపురం, వెల్లంకి గ్రామాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును గతంలో మాదిరిగా యథావిధిగా నడపాలని యువకులు అధికారులను కోరారు. శనివారం మండలంలోని వెల్లంకిలో బస్సును కొద్దిసేపు ఆపి నిరసన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నార్కట్‌పల్లి డిఎం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని లప్యానాయక్ తండాలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, ధీరావత్ మధునాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

వలిగొండ : బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా అన్నారు. శనివారం మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురంలో సభ్యత్వ నమోదు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, లోడ్ లింగస్వామి, రంజిత్‌రెడ్డి, కీర్తి వెంకటేశం, నాగరాజు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన పాఠశాలల స్థాయి క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ క్రీడల్లో గెలుపొందగా మనం యూత్ సభ్యులు, స్థానిక పాఠశాల హెచ్‌ఎం భాస్కర్, సంగెం హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్వామిరాజ్, చండీదాస్, మల్లేశం, మహేష్, జయరాని, రాంప్రసాద్, సంధ్యారాణి, మాధవి పాల్గొన్నారు.

ఎస్‌ఐకి వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లిలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


నేతన్నలకు చేయూత పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం పట్టణంలో చేనేత, జౌళీ శాఖ, నేతన్న చేయూత (త్రిఫ్ట్ ఫండ్) పథకం చెక్కులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, గ్యాస్ సబ్సిడీ పథకం పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేతన్నలకు చేయూత పథకం బకాయిలను ప్రభుత్వం రూ.17.77 కోట్లను కార్మికుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. యాదాద్రి జిల్లాల్లో చేయూత పథకంలో భాగంగా 11,389మందికి లబ్ధి చేకూరిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం హ్యాండ్లూమ్ బకాయిలను మాఫీ చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, చెరువు శిఖాలను అక్రమిస్తే హైడ్రా తరహాలో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జనగాం ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎజాజ్, నీలం పద్మ, అశోక్, శ్రవణ్, తుంగ కుమార్, నీలం వెంకటేశ్వర్లు, పాము అనీత, వెంకటేశ్వర్లు, బుగ్గ నవీన్, జిల్లా అధికారులు, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివి ఉన్నతంగా ఎదగాలి

విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో దీనశరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, ఐఏఎస్ కొప్పుల రాజు జన్మదిన సందర్భంగా కెరియర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన బాలికలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో దీనశరణ్య సేవా సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా, ప్రిన్సిపల్ వెంకటమ్మ, వైస్‌ప్రిన్సిపల్ అనుపమ, డాక్టర్ జయరాం, పూజారి వెంకటేశ్వర్లు, సురేఖ, గీతాదేవి, పోరెడ్డి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ర్యాలీ


భువనగిరిలో స్వచ్ఛతా హీ సేవ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు, నాయకులు


బీబీనగర్ : రైల్వేస్టేషన్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

భువనగిరిటౌన్ : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని గాంధీపార్కు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ పాల్గొని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా టైమ్స్ కళాశాల విద్యార్థులు, మహిళలు, పురపాలక అధికారులు, బ్యాంకు అధికారులు మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, హెల్త్ అసిస్టెంట్ ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

బీబీనగర్ : మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక్ శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం స్థానిక రైల్వేస్టేషన్, పీహెచ్‌సీ పరిసరాలలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా శ్రమదానం చేశారు. అలాగే రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిరూప, ప్రోగ్రాం ఆఫీసర్ స్రవంతి, పావని తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : విద్యార్థులు ప్రతిఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాహత్ ఖానం అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ జేసీ బాబు, డాక్టర్ రవీందర్, డాక్టర్ సునీత, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఐ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకులు హరిప్రసాద్, తులసీ, వెంకటేశం, శివశంకర్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌కుమార్, చందన, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, మంజుల, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.


పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

యాదగిరిగుట్ట : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్‌చైర్మన్ మేడబోయిన కాటంరాజు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీలోని 2వ వార్డులో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తడి చెత్త, పొడి చెత్తను వేరే చేసే విధానాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పసుల బాలయ్య, బూడిద నాగరాజు, పురపాలక సిబ్బంది కృష్ణ, మాధవరెడ్డి, సరస్వతి, శిరీష, లావణ్య తదితరులున్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

మోత్కూరు : ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న 10 రైస్‌మిల్లుల యజమానులు, ప్రైవేట్ కొనుగోలుదారులు రైతుల ధాన్యాన్ని క్వింటాల్ కేవలం రూ.2వేలకు ఖరీదు చేస్తున్నారని, ట్రాక్టర్లపై ధాన్యాన్ని వేబ్రిడ్జిపై తూకం వేసి ట్రాక్టర్ బరువు పోగా మిగిలిన ధాన్యం కుప్పలుగా పోసి 65కిలోల బస్తాగా విభజించి దానిలో నుంచి 2కిలోలు తీసివేసి 63కిలోలుగా లెక్కిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని వివరించారు వేబిల్లు చార్జీలే కాకుండా గుమస్తా మామూళ్ల పేరిట అదనంగా ప్రతి రైతు నుంచి రూ.100వసూలు చేస్తున్నారని, ఈ విధంగా ఒక్కో లారీకి రూ.5వేల నుంచి రూ.6వేల వరకు దోచుకుంటున్నారని అన్నారు.

భువనగిరిలో భారీ వర్షం


పట్టణంలోని జంఖానగూడెం చౌరస్తా వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు

భువనగిరి : పట్టణంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు నల్లగొండ రోడ్డుమార్గంలో నల్లగొండ చౌరాస్తా, జంఖానగూడెం చౌరస్తాల వద్ద వరద నీరు రోడ్డుపై ప్రవహించింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్ ఆవరణం వరద నీటితో నిండిపోయింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.